

4

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- ప్రజావాణిలో 65 ఫిర్యాదుల స్వీకరణ - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర


# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

వరంగల్

మంగళవారం 5-08-2025 పేజీలు : 7


# అన్నదాతకు వరం.. పీఎం కిసాన్ మాన్‌ధన్



అన్నదాతకు వరం.. పీఎం కిసాన్ మాన్‌ధన్ - 60 ఏళ్లు దాటిన అన్నదాతలకు పింఛను ప్రయోజనం - 18 నుంచి 40 ఏళ్ల రైతులు అర్హులు - రూ. 55 ప్రీమియంతో ప్రారంభం

వాంకిడి, ఆగస్టు 4:
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన రైతులకు వరంగా మారనుంది. రైతులు వృద్ధాప్యంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం చేసుకున్న వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ మాన్‌ధన్ యోజనను తీసుకువచ్చింది. వృద్ధాప్యంలోకి వచ్చాక చాలామంది రైతులకు ఎలాంటి ఆదాయ వనరులు ఉండవు. ఈ నేపథ్యంలో వయస్సు పైబడిన చిన్న, సన్నకారు రైతులకు అండగా ఉండేందుకు కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది. పథకం కింద 60 ఏళ్లు నిండాక రైతులకు ప్రతీ నెల మూడు వేల రూపాయల చొప్పున పింఛన్ జీవితకాలం అందుతుంది. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న రైతులు ఈ పథకంలో చేరేందుకు అర్హులు. భూ రికార్డుల్లో తమ పేరు ఉండి రెండు హెక్టార్ల వరకు సాగు చేసేందుకు వీలుగా భూమి ఉన్న వారు ఈ పథకం కింద పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఎప్పుడు నమోదు చేసుకున్నా పెన్షన్ 60 ఏళ్లు దాటాకే వస్తుంది. నేషనల్ స్కీం, ఈఎస్ఐ స్కీం, ఈపీఎఫ్‌వో పరిధిలో ఉన్నవారు, ఏదైనా ఇతర చట్టబద్ధ సామాజిక భద్రతా పథకాల పరిధిలో ఉన్నవారు, ఉన్నత ఆర్థికస్థితి కలిగినవారు, ట్యాక్స్ పరిధిలో ఉన్నవారు, ట్యాక్స్ పేయర్స్ ఈ పథకానికి అర్హులు కారు. ఈ పింఛన్ అందేవరకు కొంత ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. పథకంలో చేరే వారి వయస్సును బట్టి ప్రీమియం ఉంటుంది. రైతు చెల్లించినంతే ప్రభుత్వం కూడా తన వంతుగా బీమా కంపెనీకి నగదు జమచేస్తుంది.

ఆరు గ్యారెంటీలు 160 అబద్ధాలతో గద్దెనెక్కిన

## కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రజలకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు
- గ్రామాలలో ప్రతి ఆర్థిక సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వానిదే
- రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులనే గెలిపించాలి
- బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ గరికపాటి మోహన్ రావు

మిగతా 7లో...



## సీనియర్ ఐఏఎస్ అధికారిని కలిసిన జిల్లా కలెక్టర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 04, (ప్రజాజ్యోతి):



రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను వరంగల్ ఎన్ఐటి వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించి స్వాగతం పలికారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**- ప్రజావాణిలో 65 ఫిర్యాదుల స్వీకరణ**

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతను ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20,గృహ నిర్మాణ శాఖకు 15,ఉపాధి కల్పనకు 07, పెన్షన్ 09, ఇతర శాఖలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు అందాయి.జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీకి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ తో పునర్జన్మ



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 4:**రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పేద ప్రజలకు దారిద్ర రేఖకు దిగువన గల కుటుంబాలకు సంజీవని లాంటిదని మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్యమిత్ర గుర్రపు రాజమౌళి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మండలంలోని ఒడితల గ్రామంలోని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద గుండె ఆపరేషన్ చేయించుకున్న రోగిని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ అధికారుల ఆదేశాల మేరకు కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒడితల గ్రామానికి చెందిన చింతల సుధాకర్ (42) గత కొన్ని సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతూ గత నెలలో తనకు గల రేషన్ కార్డు ఆధార్ కార్డు తో వరంగల్ పట్టణంలో హంటర్ రోడ్ లో గల మెడికవర్ హాస్పిటల్ కి వెళ్ళగా హాస్పటల్ వైద్యులు పరీక్షించి గుండె సంబంధిత వ్యాధి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద కవర్ అవుతుందని తెలిపి ఆయనకు ఉచితంగా లక్షలు విలువ చేసే గుండె ఆపరేషన్ బైపాస్ సర్జరీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రోగి చింతల సుధాకర్ అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వల్ల పునర్జన్మ పొందానని నా వద్ద ఆపరేషన్ కోసం హాస్పటల్ లో ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటు ఉచిత భోజనం వసతి కల్పించారని అలాగే బస్సు చార్జీలు కూడా ఇచ్చారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పేదవారికి పునర్జన్మనిస్తుంది అని రోగి సుధాకర్ తెలిపారు. నా ప్రాణాలను కాపాడిన ఆరోగ్యశ్రీ జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు గల పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడంతోపాటు బిపిఎల్ కుటుంబాలకు విపత్కర ఆరోగ్య అవసరాలను తీర్చడానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ సహాయపడుతుందని ఆరోగ్య మిత్ర రాజమౌళి తెలిపారు. బిపిఎల్ కుటుంబాలకు నాణ్యమైన వైద్య సంరక్షణను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యమని చికిత్స కోసం ఆసుపత్రిలో చేరడం శస్త్ర చికిత్సలు,ఆరోగ్య శ్రీ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం ఉచితంగానే అందిస్తుందని దీంతో అనేక మందికి పునర్జన్మ లభిస్తుందని ఆరోగ్య మిత్ర తెలిపారు.

## పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**టి పి సి సి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి**



**రాయపర్తి ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** నిరుపేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారంరాయపర్తి మండలం రాయపర్తి గ్రామం లో సోమవారం దీరమ్మ ఇళ్లకు ముగ్గులను పోసి ఇందిరమ్మ సంబరాలు ఈ సందర్భంగా తనతో పాటు కాంగ్రెస్ నేత ఆకుల సురేందర్రావు తో కలిసి తాను ఇందిరమ్మ ఇల్లు కు ముగ్గు పోయించి వారికి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మచ్చ నీలయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలి రాజు,గౌరీ ఉప్పలయ్య, గౌరీ ఎల్లయ్య, ఎర్ర ఐలయ్య, దాసుబాబు, సోమయ్య జంపయ్య, కుమార్ లు పాల్గొనడం జరిగింది.

## రాయపర్తి మండలం లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు తండా బాట

**బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారంతండా బాట కార్యక్రమంలో భాగంగా గడప గడపకు బీఆర్ఎస్పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏ కె తండా, సూర్య తండా గ్రామాలలోపలు బాధిత కుటుంబ లు అయిన మునవత్ లత, మునవత్ సక్రీ, మునవత్ దేవి, రామావత్ శాంతమ్మ, హలవత్ సూర్య నాయక్ కుటుంబాలను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ పరిధి ఇంచార్జి సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండి యూసఫ్, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్,మండల పార్టీ నాయకులు చిన్నల రాజబాబు, కుందూరు యాదగిరి రెడ్డి, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, ఐత కుమార్, ఐత రవి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి, పిరని వెంకన్న, పిరని రాజు, గారే నరేష్, గుండె రాకేష్, పిల్లి రమాకాంత్,స్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు నారాయణ, హలవత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు

**మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**



**తొర్రూరు, ఆగస్ట్ 4 ( ప్రజా జ్యోతి ):** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బుధవారం జరగనున్న ముత్యాలమ్మబోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు సోమవారం అంబేద్కర్ నగర్లోని ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర సి ఐ గణేష్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వరరావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బోనాల పండగ ధార్మిక ఉత్సవాలకు మణిహారం మాతృ శక్తికి అంకితమైన ఈ బోనాల ఉత్సవం నగరానికి ఆధ్యాత్మిక వెలుగు నింపుతుందని అని అన్నారు తొర్రూర్ భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని శానిటేషన్. త్రాగునీరు. విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాట్లలో ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారని అని అన్నారు కావున భక్తులు తీసుకువచ్చే బోనాలు అమ్మవారికి సమర్పించి ఆనందంగా పండగను జరుపుకోవాలని కోరారు.తొర్రూరు సీఐ గణేష్ మాట్లాడుతూబుధవారం జరిగే బోనాల పండుగ తొర్రూరు పట్టణ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఇది కేవలం భక్తి భావన మాత్రమే కాదని ఒక కుటుంబ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే సందర్భం అని అన్నారు. పోతరాజుల ఆటలు డప్పులు నృత్యాలు మతపరమైన ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని కావున తొర్రూరు పట్టణ ప్రజలు టెంపుల్ కి వెళ్లేదారిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు సహకరించాలని టెంపుల్ మొత్తం సీసీ కెమెరా సర్వే లైన్స్ లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్ , మున్సిపల్ మాజీ చైర్మన్ రామచంద్రయ్య , ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మచ్చ సురేష్, కాంగ్రెస్ నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, మనోహర్, కుశాల్ ,అశోక్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్‌జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 4 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో సోమవారంపలు బాధిత కుటుంబాలు అయిన ఎనగందుల సరోజన, జమ్ముల ఐలయ్య,బత్తుల మల్లయ్య, పిరని రవి, (కుమారుడు)గారే లక్ష్మిగారే లింగమ్మ,బొమ్మెర యాకన్న రాజాలు కుటుంబలను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ పరిధి ఇంచార్జి సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి, రాయపర్తి తాజా మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, తాజా మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, మండల పార్టీ నాయకులు ఎండీ అక్బర్, పోగులకొండ వేణు, కుందూరు యాదగిరి రెడ్డి, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, ఐత కుమార్,పీరని వెంకన్న,బల్లెం యాదగిరి,కుంట రాంబాబు ఐత రవి, ఉబ్బని మధు, బండారి అశోక్, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి,పీరని రాజు, గారే నరేష్, ఉబ్బని కిషోర్, గుండె రాకేష్, జెరిపోతుల సారయ్య, గారే ఎల్లయ్య, గారే విష్ణు,పిల్లి రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద బారాస నాయకుల ఆందోళన





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)ః** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం కన్నేపల్లి పంప్ హౌస్ రెండో గేటు వద్ద బారాస నాయకుల బృందం ఆందోళన చేపట్టింది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల చెరువులు కుంటలు ఎండిపోతున్నాయని వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ మోటర్లు ఆన్ చేసి రైతులకు అండగా నిలవాలని అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మోటర్లు వెంటనే ఆన్ చేయకపోతే తమ పార్టీ బృందంమే ఆన్ చేస్తుందని హెచ్చరించారు. కన్నెపల్లీ పంప్ హౌస్ అప్రోచ్ కెనాల్ వద్ద గోదావరి వరద నీటిని భరోసా నాయకుల బృందం పరిశీలించారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వండి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం**

**- వివిధ విభాగాలకు సంబంధించి 109 దరఖాస్తుల స్వీకరణ**



**వరంగల్ సిటీ, ఆగస్టు04 (ప్రజాజ్యోతి):** ప్రజావాణి వినతుల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) సందర్భంగా బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అట్టి సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరిస్తూ వినతులు పెండింగ్ లో ఉండకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 22, హెల్త్ %డ% సానిటేషన్ 09, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 12, టౌన్ ప్లానింగ్ 52, మంచినీటి సరఫరా 07, హార్టికల్చర్ 01, ఎలక్ట్రికల్ 06 మొత్తం109 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఇన్చార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్, రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డా. గోపాల్ రావు, హెచ్ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం రాయితీతో వ్యవసాయ యంత్రాల పరికరాలు



**మహాముత్తారం,ఆగస్టు 4. ప్రజాజ్యోతిః**వ్యవసాయ యాంత్రీకరణ పథకం (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్)లో భాగంగా మహిళా రైతులకు**2025-2026** సంవత్సరానికి గాను 50% రాయితీతోమొత్తం 130 పనిముట్లు కేటాయించడం జరిగిందనిమండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు.బ్యాటరీ స్ప్రేయర్స్ - 90 పవర్ ఆపరేటర్స్ స్ప్రేయర్స్ - 22 కల్టివేటర్/ కేజీ వీల్స్/డిస్క్ హారో -7రోటవేటర్స్ - 5విత్తనం మరియు ఎరువులు వేసే మెషిన్ -1బ్రష్ కట్టర్- 1పవర్ టిల్లర్ - 1పవర్ వీడర్ -1వరి గడ్డి కట్టే మెషిన్ - 2 అందుబాటులో ఉన్నాయన్నారు.మహిళా పేరు మీద పట్టా పాస్ బుక్ కల్గినవారు అర్హులు.అప్లికేషన్ ఫామ్ తో ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ జిరాక్స్ ట్రాక్టర్ కి సంబంధించిన వస్తువు కొనుగోలు నిమిత్తంట్రాక్టర్ ఆర్సి (%=జ%) డీటెయిల్స్పాస్పోర్ట్ సైజ్ ఫోటో సంబంధిత పత్రాలు జత చేసి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని వ్యవసాయ అధికారి అనూష సోమవారం ప్రకటనలో తెలిపారు.

## బిజెపితోనే గ్రామాల అభివృద్ధి



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు4ః**ఆర్థికంగా అభివృద్ధి జరగాలంటే భారతీయ జనతా పార్టీ సాధ్యం అవుతుందని మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేషన్ కార్డ్ జిల్లా అధ్యక్షులు పొలుసాని తిరుపతిరావు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల కోసం పక్షాన పథకాలను అమలు చేసి ఆర్థికంగా తీసుకుపోతున్నాడని అన్నారు. వందే భారత్ రైలులో యువతకు ఉద్యోగాల తో పాటు మహిళలకు ఉజ్వల యోజన, సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీలు, రామగుండంలో సూర్యా ఫ్యాక్టరీ లను ఏర్పాటు చేస్తూ రాష్ట్రానికి వందల కోట్ల బడ్జెట్ను అందజేస్తున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి పలు సంక్షేమ పథకాలను వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండలం చెక్క నరసయ్య సుదగాని శ్రీనివాస్ నల్ల శ్రీనివాస్ రెడ్డి మైదం శ్రీకాంత్ స్వామి అశోక్ మహేష్ సంపత్ ప్రభాకర్ రాజు వంశీ అశోక్ చారి శివారెడ్డి రాజేందర్ మహేష్ కుమార్ కిషోర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్. సి.సి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాజ్యోతి-మొగుళ్లపల్లి (ఆగస్టు 04)ః**

గత నెల 24 నుండి ఆగస్టు 2 వరకు కాకతీయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఎన్. సి.సి వరంగల్ గ్రూపు పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సెంథిల్ రాముదరై, పరిపాలన అధికారి లెఫ్ట్‌నెంట్ కల్నల్ రవి సొనరే నేతృత్వంలో కంబైండ్ ఆనవల్ ట్రైనింగ్ నిర్వహించిన క్యాంపులో జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయ్ పాల్ రెడ్డి, ఎన్ సి సి అధికారి గుండెల్లి రాజయ్య తెలిపారు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాల నుండి 5 గురు అమ్మాయిలు,10 మంది అబ్బాయిలు,మొత్తం15 మంది విద్యార్థులు పాల్గొని పది రోజులపాటు జరిగిన వివిధ కార్యక్రమాలలో డ్రిల్, ఆయుధాల వినియోగం,వ్యక్తిత్వ వికాసం , ఆటలు,సాంస్కృతిక కార్యక్రమాలు,వ్యూహాత్మక దాడుల విధానాలు,శత్రువు శిబిరాల ధ్వంసం వంటి, వాటిని ప్రాక్టికల్ గా ఈ శిక్షణలలో పొందారన్నారు.ఈ శిక్షణలో పాఠశాల సీనియర్ విద్యార్థి పురాణం వీరమల్లు, ఫైరింగులో ప్రథమ స్థానం,ఖో-ఖో లో మెరుగు సంజయ్ ప్రథమ స్థానం, పొందారని డ్రిల్ లో కూడా మంచి ప్రతిభ కనబరచినట్లు తెలిపారు.ఎన్. సి.సి ద్వారా దేశభక్తి , క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, జాతి పట్ల గౌరవం,మానవత్వ విలువలతో పాటు శారీరక, మానసిక అభివృద్ధి సాధించవచన్నారు. ఈ శిక్షణ ద్వారా అందించే సర్టిఫికెట్ శాతం రిజర్వేషన్,విద్య,ఉద్యోగాలలోముందుకువెళ్ళుటకు ఉపయోగపడుతుందని , పాఠశాల విద్య లోనే కాదు జాతీయస్థాయిలో భద్రత వ్యవస్థకు అవసరమైన శిక్షణను పొంది అద్భుతంగా రాణిస్తున్నారనిప్రశంసించారు ఈ విధంగా మొగుళ్ళపల్లి పాఠశాలకు మొదటి బ్యాచ్, ప్రథమ స్థానం పొందుట ఎంతో గర్వకారణమని మునుముందు వీరిని ఆదర్శంగా తీసుకొని మంచి ఫలితాలు సాధించాలని ప్రతిభ చూపిన విద్యార్?

# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

## బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్తుర్తి శ్రీకాంత్ యాదవ్ గ్రామస్తులు



ఎల్కతుర్తి ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి):
ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో వికలాంగుడు కందుకూరి వీరభద్రం పెద్ద అల్లుడు రాపాక రమేష్ 30 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే, భద్రయ్య కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో, అలాంటి నిరుపేద కుటుంబానికి చింతలపల్లి గ్రామస్తులు సహృదయంతో, ఎవరికి తోచినంత సహాయం గ్రామస్తులు చేశారు. సాయం చేసిన 24000/%-%రూపాయలను భద్రయ్య కుటుంబానికి అందుబాటులో ఉన్న వారితో సోమవారం మృతుని భార్య మమత, కూతుళ్ళు, సహస్ర ఆద్య, లకు అందజేయడం జరిగింది. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆర్థిక సహాయంతో పాటు 50 కిలో బియ్యాన్ని అందజేశారు. ఇలాంటి సహాయాలు మరెన్నో మన గ్రామస్తులు చేయాలని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడంలో మన ఊరు ఎంతో గొప్పది అని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, సుఖినే సంతాజి, మాజీ ఎంపీటీసీ బొంకురి రజిత రవీందర్, మాజీ సర్పంచ్ అనిత రాజు, సహాయం చేసిన వారందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట మైనార్టీ నాయకులు ఎండి మదర్, ఎండి అమీనా, అడ్డూరి కొమురయ్య, సుంకనపల్లి రవీందర్, చిరంజీవి, రాజేశ్వరరావు, సుక్కినే రమేష్, నసుర్, దేవేందర్ ,తదితరులున్నారు.

# దామెర గ్రామంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

## ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్..



ఎల్కతుర్తి ఆగస్టు 4( ప్రజా జ్యోతి):
ఎల్కతుర్తి మండలం లోని దామెర గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ దామెర గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్ (గంప) ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది మొదటగా శివాజీ విగ్రహం నుండి గ్రామపంచాయతీ చౌరస్తా వరకు డీజే సౌండ్ లతో కళాకారులతో ర్యాలీ చేస్తూ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చేప్యల ప్రకాష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమ కమిటీ దయాకర్లు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ తరతరాలుగా యుగయుగాలుగా ఈ దేశంలో అగ్ర వర్గాలను ఆధిపత్య పెత్తందారి వ్యవస్థ వెనకకి నటి వేయబడిన రోజుల నుండి, అంటరానితనాన్ని స్వయంగా అనుభవించి దాని నిర్మూలనకై పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాయి సాబ్ అంబేద్కర్ అని కొనియాడారు, ప్రపంచ చరిత్రలోనే భారతదేశ రాజ్యాంగం గొప్ప రాజ్యాంగంగా అభివర్ణించారు,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగింది.నాటినుండి నేటి వరకు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని విధాలైనటువంటి చట్టాలు ఉన్నప్పటికీ కూడా ఇంకా నిమ్న వర్గాల జాతులపై వివక్ష ఉందని ఆవేశాన్ని వ్యక్తం చేశారు.అంబేద్కర్ ఫలాలను అనుభవించి ఉన్నతమైన స్థాయిలో ఉన్నవారు, అంబేద్కర్ యొక్క సిద్ధాంతాన్ని మరిచిపోయి ఉంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, రాజకీయంగా ఉన్నత స్థానాలు అధిరోహించిన వారు కూడా అంబేద్కర్ జయంతి వర్ధంతి కార్యక్రమాలకు రలేకపోతున్నారని వాపోయారు. దామెర గ్రామంలో ఇంత పెద్ద కార్యక్రమం జరిపి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పరచినందుకు అంబేద్కర్ సంఘ సభ్యులను అధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్ ను అభినందించారు ప్రతి ఒక్క పౌరుడు తప్పకుండా మహాజనుల కార్యక్రమానికి హాజరై విజయవంతంగా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, రాష్ట్ర కార్యదర్శులు తొందర ఎల్లన్న బోజన్ కండె సుధాకర్ రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్రె మహేందర్, జిల్లా కోకన్వీనర్ సాతూరి రాజమౌళి, జిల్లా మాజీ అధ్యక్షులు సాతురి చంద్రమౌళి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మేక రమేష్,గ్రామ శాఖ ఉప అధ్యక్షులుకదారి జయపాల్, పోదేటి రమేష్,సాతూరి వెంకన్న సీనియర్ దళిత సంఘాల నాయకులు, స్థానిక సర్పంచ్ రవీందర్ రెడ్డి, గొర్రె ఆదం అంబేద్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ కు హాజరైన బిఆర్ఎస్. మండల పార్టీ నాయకులు



నల్లబెల్లి,ఆగస్టు 4( ప్రజా జ్యోతి ):
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మోర్తాల రామారావు. మోర్తాల వీరన్న.ల తండ్రి మోర్తాల రాజన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం వారి దశ దిన కర్మ కార్య క్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబం సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్. మాజీ ఎంపీటీసీ ఓదెల రవి, మాజీ సర్పంచ్ వక్కల చంద్ర మౌళి, పార్టీ నాయకులు సురబోయిన రాంబాబు. గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ

# కార్యక్రమంలో పాల్గొన్న గరికపాటి మోహన్ రావు



నల్లబెల్లి,ఆగస్టు 4( ప్రజా జ్యోతి):
నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ నూతన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాతీయ కౌన్సిల్ మెంబర్ గరికపాటి మోహన్ రావు,మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్,జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీను,జిల్లా కార్యదర్శి తడుక అశోక్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు,మండల ప్రధాన కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి



ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగష్టు 04):ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని మొట్లపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మొట్లపల్లి గ్రామానికి చెందినతోకల లక్ష్మయ్య అనే రైతుకు సంబంధించిన ఆవు గ్రామ శివారు లోగల పల్లె ప్రకృతి వనం వద్ద గడ్డి మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు ప్రమాదానికి గురై ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ సుమారు 50 వేల రూపాయల ఉంటుందని ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని కోరారు.

# ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న గాజర్ల అశోక్ గౌడ్



టేకుమట్ల ఆగస్టు 4 ప్రజాజ్యోతి న్యూస్:
టేకుమట్లమండలంలోని రామకృష్ణపూర్(వి) గ్రామానికి చెందిన ముత్యాల లింగయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ హాజరై మృతునిచిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దు అని భరోసా కల్పించారు మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ల పల్లి: కస్తూర్బా హాస్టల్ లో ఫుడ్ పాయిజన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొరికిశాల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం ఫుడ్ పాయిజన్ అయింది. మధ్యాహ్నం భోజనంలో 15 మందికి విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాగా హుటాహుటిన వారిని చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఫుడ్ పాయిజన్ కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 04:** భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలంలో కేంద్రంలో మహా సంపర్క అభియాన్ లో భాగంగా (ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు) కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు నవీన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ముందుగా కోటగుళ్ల లోని భవాని సహిత గణపేశ్వరాలయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఈ కార్యక్రమం ప్రారంభించరు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి డోర్ స్టిక్కర్ వేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఇంటింటికీ బీజేపీ ప్రతి ఇంటికీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమం గ్రామ స్థాయిలో బీజేపీ బలాన్ని పెంపొందించేందుకు తీసుకున్న ఒక కార్యాచరణ. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం, బీజేపీ పాలన విశేషాలను తెలియజేయడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరుగుతోంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. మోడీ గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎన్నో ప్రజానుకూల పథకాలను ప్రవేశపెట్టారు ఉజ్వలా యోజన గ్యాస్ కనెక్షన్ల ద్వారా లక్షలాది మహిళలు వంటగదిలో పొగలు లేకుండా జీవించగలుగుతున్నారు.ఆయుష్మాన్ భారత్ రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే జాతీయ ఆరోగ్య పథకం ద్వారా పేదలకు భారీ ఊరట.స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇచ్చారు.హర ఘర్ నలే జల్ ప్రతి ఇంటికి శుద్ధ నీటి కనెక్షన్ కల్పించే ఉద్దేశంతో తీసుకొచ్చిన పథకం.సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ అనే సూత్రంతో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములుగా చేస్తున్నారు.పిఎం కిసాన్ %-% రైతులకు ప్రతి ఏడాది రూ.6,000 నేరుగా ఖాతాల్లో జమ చేయబడుతోంది.ఇంటర్నెట్



కనెక్షన్, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కూడా వేగంగా కొనసాగుతోంది.ఇవన్నీ కాంగ్రెస్ పాలనలో అనివార్యంగా ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ తీసుకున్న సమర్థవంతమైన నిర్ణయాలు. కాంగ్రెస్ గారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తే, మోదీ గ్యారంటీతో మేలు చేశారు.కాంగ్రెస్ పాలనలో జరిగిన అవినీతి, అభివృద్ధి లోపం, హామీల విఫలం వల్ల రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయారు.గ్రామాల్లో అమలు చేయని హామీలు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, రైతు రుణ మాఫీ వంటివి ఇవన్నీ తుపాకి రాముడి లాంటి వాగ్దానాలు అయ్యాయి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కుల, వర్గ రాజకీయాలు ప్రోత్సహించి, సామరస్యాన్ని దెబ్బతీశారు.కుటుంబ పాలనపై ఆధారపడి యువత, సామాన్య కార్యకర్తలకు అవకాశాలు ఇవ్వలేదు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి బూత్ స్థాయిలో బీజేపీ శక్తిని పెంచాల్సిన అవసరం ఉంది. ప్రతి ఇంటికి వెళ్లి నిజాలు చెప్పాలి, కాంగ్రెస్ మోసాలను బహిరంగపర్చాలి, బీజేపీ అభివృద్ధిని చూపించాలి.ఇంటింటికీ బీజేపీ అనేది కేవలం నినాదం కాదు ప్రజల నమ్మకానికి ప్రతీక. మోడీ పాలనను గుర్తించి, ప్రజల ఆశయాలను నెరవేర్చే పార్టీగా బీజేపీని నిలబెట్టే బాధ్యత ప్రతి కార్యకర్తదే అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య బీజేవైఎం రాష్ట్ర కళాశాల విభాగం కన్వీనర్ మంద మహేష్ మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్ పున్నమి చందర్ మల్లన్న రాణి మేకల సమ్మయ్య గుండా సంపత్ మండల ఉపాధ్యక్షులుమాదాసు మొగిలి కుక్కముడి రమేష్ బూత్ అధ్యక్షులు పెంద్యాల శ్రీకాంత్ భూక్య హరిలాల్ సైండ్ల తిరుపతి దూడపాక సతీష్ రేపాక సంతోష్ దేవనూరు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపురం మాడల్ స్కూల్ ను సందర్శించిన

## -బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి





**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 04:** గణపురం మోడల్ స్కూల్ను సందర్శించిన సందర్భంగా, భూపాలపల్లి నియోజకవర్గంలో గత, ప్రస్తుత ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.కీర్తిరెడ్డి పేర్కొన్న వివరాల ప్రకారం మాజీ ఎమ్మెల్యే రమణా రెడ్డి హయాంలో లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన బాత్రూం లాంటి మౌలిక వసతులు కేవలం కొన్ని సంవత్సరాలకే కూలిపోవడం %-% నాసిరకం పనులకు నిదర్శనం.ప్రజాధనం వృధా చేయడం, పనులపై ఎటువంటి నాణ్యత నియంత్రణ లేకపోవడం రమణా రెడ్డి పాలనలోనే స్పష్టంగా కనిపించింది అని అన్నారు.కమీషన్ కోసం కట్టించిన పనులునే మళ్లీ పునరుద్ధరణ పేరుతో పీఎం శ్రీ పతకం కింద 1450000 మోడల్ పాఠశాల ల్యాబ్ ఏర్పాటు కోసంకేటాయించగా ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేను మంజూరు చేయించాను అని శిలాఫలకాలపై వారి ఫోటో లు వేసుకునే దుస్థితికి దారితీశాయని విమర్శించారు ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హయాంలో పునర్నిర్మాణ పనులకు కేంద్రం మంజూరు చేసిన పీఎం శ్రీ పథకం నిధులు ఖర్చు చేస్తూ, ప్రజల్లో కేంద్రం పేరును పూర్తిగా దాచేస్తూ, తమ ఫొటోలు, పేర్లు మాత్రమే ముందుకు తెస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు.సొమ్మొకరిది సోకు ఒకరిది ప్రచారం" అంటూ వ్యాఖ్యానించిన కీర్తి రెడ్డి , పీఎం శ్రీ పతకం కింద మోడల్ పాఠశాల లో చదువుకునే విద్యార్థిని విద్యార్థిని విద్యార్థులకు సంవత్సరమునకు నేరుగా 2300 అందజేయడం జరుగుతుంది అని అన్నారు సిద్ధిపేట మాదిరిగానే ఇక్కడ కూడా కేంద్ర పథకాలపై రాష్ట్ర నాయకులు పబ్లిసిటీ తీసుకుంటున్నారని విమర్శించారు.విద్యార్థులకు కేంద్ర సహకారం గురించి తెలియకుండా ఉంచే ప్రయత్నం చేయడాన్ని కండించారు ఎవరి పేరు పథకాలపై వేసుకున్నా, ఎవరిని ప్రజలకి తెలియకుండా దాచినా కేంద్రం ఇచ్చిన నిధుల్ని దుర్వినియోగం చేసిన ప్రతి ఒక్కరిని విద్యార్థులు, తల్లిదండ్రులు రానున్న రోజుల్లో ప్రశ్నించటం ఖాయం అని హెచ్చరించారు.మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కను నాటి మొక్కకి మాజీ ప్రధాని స్వర్గీయలు అటల్ బీహారి వాజుపాయి పేరు నామకరణం చేసారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి ఒక మొక్కను నాటి ఆ మొక్కకి భారతీయ జనతా పార్టీ మొట్టమొదటి పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ శ్రీ చందుపట్ల జంగారెడ్డి పేరు నామకరణం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశీదర్ రెడ్డి మండల అధ్యక్షులు నవీన్ రావు రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య బీజేవైఎం రాష్ట్ర కళాశాల విభాగం కన్వీనర్ మంద మహేష్ సీనియర్ నాయకుడు సోమ దామోదర్ పున్నం చందర్ మల్లన్న సమ్మయ్య సంపత్ మాదాస్ మొగిలి రమేష్ శ్రీకాంత్ హరిలాల్ సతీష్ సంతోష్ భార్గవ్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**టేకుమట్ల ఆగస్టు 4 ప్రజాజ్యోతి న్యూస్:** మండల కేంద్రానికి చెందిన మారుతి ఫ్యాషన్స్ బట్టల షాప్ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురిఅయ్యి సర్వం కోల్పోగా,మారుతి ఫ్యాషన్స్ యాజమని గడదాసి శ్రీనివాస్ కుటుంబానికి మేముఉన్నాం అంటూ టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన వర్తక%ు%వాణిజ్య సంఘం అధ్యక్షులు బొడ్డు సదానందం,స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో150,000/- ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడమే మానవత్వం అని, కోల్పోయినాను అని బాధ పడకుండా,కృంగి పోకుండా ఉండాలని భవిష్యత్తులో ఏవిధమైన సహాయం కావాలన్న అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొలాల సరోత్తంరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు,మాజీ ఉప సర్పంచ్ నిమ్మల స్వామి,రేణుకుంట్ల శ్రీధర్,కొయ్యల చిరంజీవి,అంబాల పైడి,తోట మహేందర్, వద్నలమహేందర్,మందల రాజేందర్ రెడ్డి, ఎంబాడి రాజేందర్, పాలకుర్తి శివ,కౌడగాని మహేందర్,బొల్లు సరోత్తంరెడ్డి,మేకల సదయ్య,కటకం విజయ్,ఆకోజు వేణు,తోట గట్టయ్య,అంబాల రమేష్ కటుకోజుల అశోక్,శ్రీధర్,మంచాల రాజు,రామ్ రాంచందర్,మేకల అశోక్,వైనాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి

## మహాదేవుడికి మారేడు దళముల పూజ

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 04:** గణపురం మండలం ధర్మరావుపేట లో



శ్రావణమాసం శుక్ల పక్షం దశమి సోమవారం పర్వదిన సందర్భంగా శ్రీ ఉమామహేశ్వరసేవ సమితి ఆధ్వర్యంలో శివుడికి అత్యంత ప్రీతికరమైన మారేడు దళములను సేకరించి ఆలయ పూజారులు లంక కిషన్ శర్మ చే బిల్వపూజ స్వామి వారికి జరిపించారు..శ్రావణమాస రెండవ సోమవారం అయినందునా భక్తులు మహా దేవుడికి చందన అభిషేకం అర్చనలు చేయడం...వచ్చిన భక్తులకు ఆశీర్వచనం తో పాటు తీర్థ ప్రసాదాలు అందించారాని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. పూజ కార్యక్రమంలొ మాజీ సర్పంచ్ రాచకొండ లావణ్య గోపాల్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆరెందల శంకరయ్య మున్నూరు కాపు సంఘం నాయకులు బాపని సాంబయ్య శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఏజన్సిస్ దూడ సతీష్ కుమార్ సేవ కమిటీ సభ్యులు దూలం శంకర్ బెనికి రాజు సింగం రాజవిరు గందే ప్రకాష్ మాదారపు వెంకటేశ్వర్లు ఆకుల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# పలువురి కుటుంబాలను పరామర్శించిన

## ఎమ్మెల్యే జీఎస్సార్



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 04:** సోమవారం గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో మరణించిన కీర్తి శ్రీకాంత్ కుటుంబాన్ని గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న పల్లెబోయిన భద్రయ్యను తమ ఇంటికి వెళ్లి పరామర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు **శ్రీ గండ్ర సత్యనారాయణ రావు** ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవారం పూజలు

**- ఆలయంలో భక్తుల కోలాహలం**

**- స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 04:**
శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల



అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.

# ప్రతి పేదవాడికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-సూరం సుధాకర్ రెడ్డి**

**బయ్యారం,ఆగస్టు 4. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ధనవంతులు తినే సన్న బియ్యం ప్రతి పేదవాడికి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తుందన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆలోచన వల్లే నిరుపేదలకు సన్న



బియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా మార్పులు, చేర్పులు అదనంగా కుటుంబ సభ్యులను చేర్చడం తదితరలతో నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిందని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# శ్రీ కృష్ణాష్టమి విశిష్టతపై ఇంటింటా భగవద్గీత గ్రంథాల ప్రచారం

**భీమదేవరపల్లి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) ..**
భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామంలో ఈనెల 16న శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా త్రైత సిద్ధాంత భగవద్గీత ఆధ్యాత్మిక గ్రంధాలు హిందూ ధర్మ ప్రచారం నిర్వహించినట్లు త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. దైవ జ్ఞాన ప్రచారంలో భాగంగా శ్రీ కృష్ణాష్టమి రోజున శ్రీకృష్ణ భగవానుడికి మాత్రమే ఊరేగింపు చేయాలన్నారు దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం శ్రీకృష్ణ పరమాత్ముడు మనిషి రూపంలో భూలోకంలో వచ్చారని తెలిపారు. పూర్వము శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను 11 రోజులు నిర్వహించి చివరగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించే వారని ఆయన గుర్తు చేశారు. శ్రీకృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి




వైపరీత్యాలు రోగ బాధలు ప్రజలకు ఉండవని పెద్దలు చెబుతున్న మాటగా వినిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సభ్యులు గోపికృష్ణ, తిరుపతి, బోయినపల్లి సంతోష్, రామస్వామి, ప్రియాంక, పద్మ, నక్షత్ర, అద్వితీయ, కుమారస్వామి, రాధిక, శ్రీదేవి, ప్రచారంలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) :**
అంతర్జాతీయ తల్లిపాల ఉత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని నరసింగాపురం గ్రామంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత, అనుబంధ ఆహారం గురించి అవగాహన కల్పించారు. తల్లులకు హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు డీ. పద్మ, టీ.నిర్మల, ఆయా ఉప్పలమ్మ, ఏఎన్ఎం ఆశ వర్కర్, పాఠశాల ఉపాధ్యాయులు, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

# శ్రీ పర్వత పర్వతవర్ధిని రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఎమ్మెల్యే జీఎస్సార్.**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 04:**గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే గారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి.

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**

**బయ్యారం,ఆగస్టు 4.** ప్రజా జ్యోతి:కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పదకొండేళ్లుగా ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవినీతి రహిత సువరిపాలనే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని, ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో గణనీయమైన ప్రగతి చాటుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు అధిక నిధులు మంజూరు చేసిన ఘనత కూడా నరేంద్ర మోడీదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలోని సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, పల్లెప్రకృతి వనం, వైకుంఠదామం తదితర అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయని గుర్తుచేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



# కస్తూర్బా హాస్టల్ లో ఫుడ్ పాయిజన్

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగష్టు 04):**
మండలంలోని కొరికిశాల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం ఫుడ్ పాయిజన్ విద్యార్థుల తీవ్ర అశ్వాస్తకు గురైన్నారు. మధ్యాహ్నం భోజనంలో 15 మందికి విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాగా హుటాహుటిన వారిని చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# బాదిత కుటుంబానికి పరమార్శ



**టేకుమట్ల ఆగస్టు 04 ప్రజాజ్యోతి న్యూస్ :**
టేకుమట్ల మండల కేంద్రంలోని మారుతి ఫ్యాషన్ ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోగా, సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సంఘటన స్థలాన్ని పరిశీలించి భాదిత కుటుబాన్ని పరమార్శించారు. బట్టల షాపులోని బట్టలతో సహ ఫర్నిచర్, నగదు కాలిపోయాయని తమను ఆదుకోవాలని బాదితులు కోరగా, కలెక్టర్తో మాట్లాడి సహయంచేస్తామన్నారు. రాజీవ్ యువవికాసం కింద రాబోయే రోజుల్లో లోన్ ఇప్పిస్తామన్నారు. షాపు యజమానులుతప్పకుండాఇన్సురెన్స్‌లుచేయించోకోవాన్నారు. వారివెంటకాంగ్రెస్‌జిల్లానాయకులుకత్తిసంపత్,వైనాలరవీందర్,శ్రీకాంత్,సదానందం,ంరాజమొగిలికిరణ్,గట్టయ్య,క్రాంతి,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి కేజీబీవీ లో ఆరోగ్య శిబిరం




**నల్లబెల్లి, ఆగస్టు 4( ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి పాఠశాలలో సోమవారం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఏ. సునీత ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ ఆచార్య, డా. నిఖిలా, డా. స్వర్ణలత, డా. భావిత, పిహెచ్ఎన్ కోమల, ఎల్టీ నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ కిషన్. ఎఎన్ఎంలు మాధవి, సుమలత, కె.జ్యోతి పాల్గొనిబాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులకు అవసరమైన వైద్య సూచనలు చేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మల్లేశం గౌడ్.

**పరకాల, ఆగస్టు 04, (ప్రజా జ్యోతి):** పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామ కోశాధికారి గోపరాజు లింగస్వామి నానమ్మ బుచ్చమ్మ మృతి చెందగా సోమవారం తెలుసుకొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ



ఇంచార్జి (కాంటెస్టెడ్ ఎమ్మెల్యే) అమువాలపెల్లి మల్లేశం గౌడ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోడెల సతీష్, ఏదునూరి లింగన్న, రాపర్తి శ్రీధర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## నడికూడలో హోటల్ ప్రారంభోత్సవం





**పరకాల, ఆగస్టు 04, (ప్రజా జ్యోతి):** నడికూడ మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో నూతనంగా హోటల్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పరకాల ఎస్ ఐ రమేష్ పాల్గొని రిబ్బన్ కటింగ్ చేశారు. నూతనంగా హోటల్ ప్రారంభోత్సవం చేసిన బొమ్మ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొని బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, టిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యుడు నర్సుల్లి మాజీ సర్పంచ్ సాంబశివరెడ్డి, నాయకులు గోగుల రాజు రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోడెపాక కరుణాకర్, బొల్లె బిక్షపతి, పర్నెం తిరుపతిరెడ్డి, ఈర్ల చిన్ని, మలహలరావు, ఆర్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లోకటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు 160 అబద్దాలతో

# గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రజలకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు - గ్రామాలలో ప్రతి ఆర్థిక సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వానిదే

- రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులనే గెలిపించాలి - బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ గరికపాటి మోహన్ రావు



**నల్లబెల్లి, ఆగస్టు 4(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి పథకాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గాజాతీయ కౌన్సిల్ మెంబర్ మాజీ రాజ్య సభ సభ్యులు గరికపాటి మోహన్ రావు. మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్. వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను వివరిస్తూ కరపత్రాలు ,డోర్ స్టిక్కర్లు ఇంటింటికి అతికించి సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ. గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే అందులో భాగంగా కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తుందన్నారు. రైతు వేదికలు ,పల్లె ప్రకృతివనాలు, వైకుంఠదామా లు, టాయిలెట్స్, ఎరువుల సబ్సిడీ, పీఎం విశ్వకర్మ, ముద్రలోన్స్, సిసి రోడ్లు ,వీధిలైట్లు ,అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని వివరించారు. అదే విధంగా భారతదేశం ఆర్థికంగా దినదినాభివృద్ధి జరుగుతూ అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా ఈరోజు నాలుగో స్థానానికి ఆర్థికంగా చాలా స్ట్రాంగ్ గా రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్నది అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు అని 160 అబద్దాలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా ప్రజలకు నెరవేర్చలేదన్నారు. కేవలం బీజేపీ పార్టీ మాత్రమే దేశం రాష్ట్ర స్థానిక గ్రామాలలో ప్రతి ఆర్థిక సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వానిదే కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ కూడా రేపు రాబోయే స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచు ,వార్డ్ మెంబర్లను భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి మన గ్రామాలను చాలా సుభిక్షంగా దినదినాభివృద్ధి పరంగా గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రభారి నాంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీను, జిల్లా కార్యదర్శి తడుక అశోక్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి

- ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ - ఏబిఎస్ఎఫ్ ఆందోళన




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 04, (ప్రజా జ్యోతి):** తెలంగాణా రాష్ట్రములో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. సోమవారం రోజున ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ చౌరస్తా లో విద్యార్థులతో కలిసి ధర్నా ధర్నా చేయడం జరిగింది. అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రములో విద్యార్థి మరియు విద్యార్థి తల్లిదండ్రుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోఅధికారంలోకిరావడంతో జరిగిందని అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు పూర్తిగా అన్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల సమస్యలు చెప్పుకోవడానికి రాష్ట్రంలో విద్యాశాఖకిమంత్రినీనియ ^మించకపోవడం చాలా బాధాకరమని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలకి మంత్రిలను నియమించుకొని కేవలంఒక్కవిద్యాశాఖకి మాత్రమేమంత్రినీనియ ^మంచకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులపక్షాన లేదని తేలిపోయిందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. విద్యాశాఖకి మంత్రినీ నియమించకపోతే విద్యార్థులను కూడగట్టుకొని జిల్లాలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన దీక్ష నీ చేపడుతాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏబి ఎస్ ఎఫ్ నాయకులు హర్షం చరణ్ ,పోతుల విష్ణు, విజయ్, నందు, విష్ణు ,పీటర్, శ్రీకాంత్, పవన్, అరవిండ్, నవీన్, తరుణ్, గణేష్, వంశీ, గోవింద్ సమ్మయ్య, సూర్య, సాయి, శ్రావణి, కళ్యాణి, ప్రవళిక, జ్యోతి, భవాని తదితరులు పాల్గొన్నారు.